
సకుటుంబ ఆహ్లాద వీచిక, సమాచార దీపిక
మాసపత్రిక
ఫిబ్రవరి, 2013
₹15/-

సకుటుంబ ఆహ్లాద వీచిక, సమాచార దీపిక

# చినుకు

మాసపత్రిక

సంపుటి : 8 సంచిక : 10

95

సంపాదకులు

**నండూరి రాజగోపాల్**

సెల్ : 98481 32208

**ఫిబ్రవరి, 2013**

పేజీలు : 64 + 4

అసోసియేట్ ఎడిటర్

**జనార్దన్ లంకె**

సెల్ : 98485 36113

ఫీచర్స్ ఎడిటర్

**సింగంపల్లి అశోక్ కుమార్**

సెల్ : 98485 04649

**కె. రఘురామరాజు, హైదరాబాద్**

సెల్ : 98493 50555

**శైలేష్ బాలాంత్రపు & పార్థివ శంకర్**

**జి. శ్రీనివాసరావు,** సెల్ : 97050 77377

| | | |
|---|---|---|
| సంవత్సర చందా | : | ₹. 160/- |
| 3 సంవత్సరాలకు | : | ₹. 450/- |
| 5 సంవత్సరాలకు | : | ₹. 700/- |
| జీవిత చందా | : | ₹. 3000/- |

U.S.A.- 30 $

చందాలు ఎం.ఓ.

(డి.డి లేదా చెక్కులకు రు.20/-లు అదనంగా) రూపంలో

"చినుకు మాసపత్రిక, విజయవాడ"

పేర ఈ క్రింది చిరునామాకు పంపవలెను.

చినుకు మాసపత్రిక

దత్తాస్ నయాబజార్, రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా

గాంధీనగర్, విజయవాడ - 3. Ph : 0866-6640595

E-mail : editor_chinuku@yahoo.com

editor.chinuku@gmail.com

## అక్షర చినుకులు

### శీర్షికలు


1. ఆర్.జి. 9
2. కె. ఎన్. మల్లీశ్వరి 20
3. మాకినీడి సూర్యభాస్కర్ 28
4. సింగంపల్లి అశోక్‌కుమార్ 32
5. డా॥ కె.బి. లక్ష్మి 37
6. వాడ్రేవు వీరలక్ష్మీదేవి 49
7. ప్రియతమ్ 64


### కథలు


1. డా॥ చింతకింది శ్రీనివాసరావు 6
2. డా॥ మల్లెమాల వేణుగోపాలరెడ్డి 17
3. ఆలూరి బైరాగి 42
4. ఎల్.ఆర్.స్వామి 52


### కవితలు


1. డా॥ వెన్నా వల్లభరావు 61
2. బి.వి.వి. ప్రసాద్ 62
3. సిహెచ్. మధు 62


### సమీక్ష


1. డా॥ రామడుగు వెంకటేశ్వర శర్మ 47


### వ్యాసాలు


1. కవనశర్మ 11
2. చెరుకూరి సత్యనారాయణ 54
3. కస్తూరి మురళీకృష్ణ 59


### సీరియల్


1. ఎ. సీతారత్నం 25


### బాలానందం


1. 'చినుకు' ప్రత్యేకం 34


కొంటె బొమ్మల బాపు

లోపలి పేజీలలో

### కవర్ డిజైన్

శైలేష్ బాలాంత్రపు

All Legal Matters
Subject to Vijayawada Jurisdiction only




- శ్రీవత్సస

జీవితం చిత్రమైనది. ఒక నిర్వచనానికి ఒక అభిప్రాయానికి, ఒక చట్రానికి లొంగనిది. మన కెదురైన ఎన్నో సమస్యలను పరిష్కరించు కోవడానికి మనస్థాయి సరిపోకపోవచ్చు. ఏం చేయాలో అయోమయమవ్వచ్చు. నిర్ణయానికి రాలేకపోవచ్చు. అప్పుడు మనలను ఏదో ఒక శక్తి కాపాడుతుంది. లేదా కాపాడినట్టు అనిపిస్తుంది. ఆధునికులు చెప్పినట్టు అది మెడిటేషన్ కావచ్చు భక్తులు చెప్పినట్టు అది దేవుడు కావచ్చు. నాస్తికులు చెప్పినట్టు అది నీ మేధస్సు కావచ్చు. సన్నిహితులు చెప్పినట్టు నీ అదృష్టం కావచ్చు.

కాని ఒక్కొక్కసారి ఇవేవి నిన్ను సేఫ్ జోన్‌లోకి నెట్టలేవని, నువ్వు మాత్రమే నిర్ణయించుకునే ఒక సమయం ఉంటుందని, ఆ సమయమే నీకు, నీ కుటుంబానికి భవిష్యత్తును నిర్ణయిస్తుందని అప్పుడు మాత్రమే నువ్వు మనస్పూర్తిగా దినదినమూ ఎలాంటి స్వార్థం లేకుండా తలచుకునే ఒక ఆసరా నిన్ను ఆదుకుంటుందని చెపుతారు స్వామి సూఖీ శివమ్. దీనికి ఆయన ఒక కథని ఉదహరిస్తారు.

భర్తకు తీవ్ర అనారోగ్యమైతే, భార్య కుటుంబంకోసం, పిల్లలకోసం, భుక్తికోసం వుద్యోగానికై ప్రయత్నిస్తుంది. ఉద్యోగానికి రమ్మని ఇంటర్వ్యూ వస్తుంది. సరిగ్గా ఆ ఇంటర్వ్యూకి వెళ్లవలసిన రోజున ఆమె భర్త మరణిస్తాడు. ఎవరైనా సరే ఆమెని ఇంటర్వ్యూకి వెళ్ళొద్దంటారు. కాని, లోతుగా ఆలోచిస్తే, అంత్యక్రియలప్పుడు వచ్చిన మిత్రులుకాని, బంధువులుకాని, హితులుకాని, పరిచయస్తులు కాని ఎవ్వరూ జీవితాంతం ఆమెకు తోడుగా ఉండరు. బతుకంతా తనని, తన పిల్లలని, తమ బతుకులని చూసుకోవల్సిన బాధ్యత, బరువు ఆమెదే. ఇప్పుడు ఆ ఇంటర్వ్యూకి వెళ్ళక పోతే...రేపన్నది శూన్యమే.

ఇప్పుడు చెప్పండి ఆమె నిర్ణయం ఎటువైపు ఉండాలో. జీవితం సాఫీగా నడవాలంటే ఒక ఆసరా అవసరం. అది దేవుడు కావచ్చు, నమ్మకం కావచ్చు, మిత్రుడు కావచ్చు, ఉద్యోగం కావచ్చు. అది ఉంటే... ఇక సుప్రభాతమే...!

# నిర్భయ(ం) కోసం...!

"What is a women? I assure you I don't know... I do not believe that anybody can know until she has expressed herself in all the arts and professions open to human skill"

- VIRGINIA WOOLF ( Professions for women)

మన హృదయాలను ఖాళీ చేస్తూ, మన మనస్సులను దుఃఖంతో నింపి తన విలువైన జీవితాన్ని మృగాళ్ళ దుర్మార్గానికి, దురహంకారానికి పోగొట్టుకున్న జ్యోతిసింగ్ పాండే కేసుకు సంబంధించి జస్టిస్ జె.ఎస్. వర్మ కమిటీ గడువులోపే నివేదికను ప్రకటించింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. వర్మ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లీలాసేథ్, ప్రముఖ న్యాయవాది గోపాల సుబ్రహ్మణ్యమ్ సభ్యులుగాగల వర్మ కమిటీ ప్రభుత్వాన్ని, పాలనని, ఉదాసీనతని తీవ్రస్థాయిలో మందలించింది. అదే సమయంలో ఇరవై మూడేళ్ళ యువతిపై ఢిల్లీలో జరిగిన దాడికి స్థిమితం కోల్పోయిన యువత ఆగ్రహంతో శాంతియుతంగా జరిపిన నిరశనోద్యమం పట్ల త్రిసభ్య కమిటీ జ్యోతలర్పించింది. పెద్దతరం మరచిపోయిన బాధ్యతను గుర్తించి, వాళ్ళకు గుర్తుచేసిన చర్యగా ఈ యువ శంఖారావాన్ని అభినందించింది. నిందితులను పట్టుకున్నందుకు పోలీస్ కమీషనర్‌ను అభినందించిన కేంద్ర హోంశాఖపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ప్రసుత చట్టాలలో తీసుకురావలసిన మార్పులు, అవి సరిగ్గా అమలు జరగాల్సిన తీరుపై సూచనలందించింది. దేశంలో మహిళలపై నేరాలు పెరగడానికి ప్రభుత్వపాలనా వైఫల్యం, పోలీసుల స్పందనారాహిత్యం, లింగవివక్ష కారణమని ఈ త్రిసభ్య కమిటీ అభిప్రాయపడింది. సామూహిక అత్యాచార నిందితులకు మరణశిక్ష విధించాలని, రసాయనాల ద్వారా వారిని నపుంశకులుగా మార్చాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు కుప్పలు తెప్పలుగా వచ్చిన నేపథ్యంలో 'ప్రాణానికి ప్రాణం' సరైన పరిష్కారం కాదని చెప్తూ, అత్యాచారం ద్వారా హత్యకు పాల్పడితే బతికున్నంత కాలం జైలుశిక్ష విధించాలని సిఫార్సు చేసింది. ఈ సందర్భంలోనే కమిటీ తన నివేదికలో సరిహద్దు ప్రాంతాలలోని సైనికబృందాలు అక్కడికి దగ్గరగావున్న ప్రాంతాలలోని మహిళలపై అత్యాచారాలు చేస్తున్నారని, వాళ్ళని సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం రక్షిస్తోందని, దీని వలన ఆ ప్రాంతాల మహిళలపై అనేక సార్లు దుర్మార్గమైన అత్యాచారాలు జరిగాయని, సాధ్యమైనంత త్వరలో ఆ చట్టాన్ని సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరింది.

సంఘటన జరిగింది. ఆ అమ్మాయి బతుకు నిప్పుల్లో మాడిపోయింది. నివేదిక వచ్చింది.

## సందర్భం

ఇక తరువాత...? ఇప్పుడు అందరూ సిన్సియర్‌గా ఆలోచించాల్సిన విషయం. చట్టాన్ని, దానిలోని అధికరణాలని మనం చిత్తశుద్ధితో అమలుచేస్తున్నామా అన్నది కూడా మనం మూల్యాంకన జరపాలి. ప్రభుత్వశాఖలన్నింటిలోనూ, ముఖ్యంగా పోలీసుశాఖకు ఎలర్ట్‌నెస్‌ను ఇంజెక్ట్ చేయాలి. బస్‌లోంచి ఆమె స్నేహితుడ్ని కిందకు తోసివేస్తున్నప్పుడు జరిగిన హడావిడిని చూసిన పోలీస్ స్పందించి వుంటే ఈవాళ జ్యోతిసింగ్ పాండే పదిలంగా వుండేది కదా! పౌర రక్షణ, దేశ రక్షణలో పోలీస్, రక్షణ వ్యవస్థల వుదాశీనత జనాన్ని చంపుతోంది. "మనదేశాన్ని 'భారతమాతా' అని పిలుచుకోవాలంటే ఎంతో సిగ్గుగా వుంద'ని అంజాద్ అలీఖాన్ ఒక ప్రముఖ ఆంగ్లపత్రికలో కాలమ్ రాస్తూ "ఈ మనుషులలో ప్రేమని, ఆప్తతని నింపడం ఎలాగో నాకు తెలియడం లేదు. ఈవాళ మనం చెదిరిన అపస్వరాల మధ్య వున్నాం" అని ఆవేదన వ్యక్తం చేసారు. శోభాడే 'అత్యాచారం చేసిన వాళ్ళు కేవలం మానభంగం మాత్రమే చేయలేదని, ఆమెను కిరాతకంగా హింసించడం కోసం ఒక ఐరన్ రాడ్‌ను వుపయోగించారంటే మానవత్వాన్ని మరిచిపోయిన ఈ జంతువుల పట్ల అసహ్యమేస్తోందన్నా'రు. చుట్టూ మనుషులున్నారు. వ్యవస్థ వుంది. ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. అన్నింటా మగవారికి ధీటుగా నిలబడగల మహిళలున్నారు. అయినా ప్రతీరోజూ, ప్రతీ గంటకీ, ప్రతీ నిముషానికీ ఎక్కడో అక్కడ దేశంలో మహిళల ఊపిరిని తీసివేస్తున్న దుర్మార్గాన్ని ఎలా అరికట్టాలి?

మనకి 'స్త్రీ'తోనే జీవితం ప్రారంభమవుతుంది. అమ్మగా, సోదరిగా, భార్యగా, వదినగా ప్రతి వొక్కరి జీవితానికీ స్త్రీ వెన్నెలవుతుంది. అయినా పరాయి స్త్రీని చూస్తే కొందరికి ఎందుకో వికారం పుడుతుంది. ఆధునిక వస్త్రధారణలు, రాత్రుళ్ళు వంటరిగా తిరగడాలు, ఫ్యాషన్‌గా వుండటం ఆడపిల్లలపై అత్యాచారాలు జరగడానికి కారణాలని చెప్పడం కూడా సమంజసమూ కాదు. మొన్న ఒక అమ్మాయి తన డ్రెస్‌పై 'నా వస్త్రధారణ నీకు వెల్‌కమ్ కాదు' అని రాసుకున్న ఫోటో ఒక దినపత్రికలో చూశాక ఆధునిక వస్త్రధారణ వల్లనే మహిళలపై దాడులు జరుగుతున్నాయని చెప్పడం ఆడపిల్లలకు ఎంతటి క్షోభను కలిగిస్తోందో అర్థమయింది.

మన సంస్కారానికి సంస్కారం జరగాలి. తల్లిదండ్రులు, పెద్దలు, గురువులు పిల్లలకి, శిష్యులకీ చెప్పాలి. స్త్రీని గౌరవించడం అంటే మనలను మనం కాపాడుకోవడమే అని విశదపరచాలి. స్త్రీని లైంగికదృష్టితో చూసే కుసంస్కార దృక్పథాన్ని ఎంత తొందరగా పోగొడితే అంత తొందరగా మనం కొత్త సమాజాన్ని చూసుకోగలం.

పిల్లలను, మహిళలను రక్షించలేని ప్రభుత్వ వ్యవస్థ ఈ తప్పుకు బాధ్యత వహించాలి. దేశవ్యాప్తంగా అన్ని కంఠాలూ ఒక్కటై నినదించిన 'న్యాయాన్ని' మహిళలకు అందించాలి. ఆమె తెచ్చే జీతం, ఆమె ఇచ్చే హోదా, ఆమె పెట్టే భోజనం, ఆమె పెంచిన పిల్లలు మాత్రమే కాదు, 'ఆమె' కూడా కావాలంటే మనల్ని మనం సంస్కరించుకోవాలి. 'ఆమే' లేకపోతే... ఊహించలేని ప్రపంచమే భవిష్యత్తులో ఇలాంటి చర్యలను ఆపగలదు.

ఆ సుందరస్వప్నం సాకారం అవ్వాలని కోరుకుంటూ... చివరదాకా ధైర్యంగా పోరాడి, ఓడి గెలిచిన జ్యోతిసింగ్ పాండేకు జోహార్లు చెబుతూ...

– నండూరి రాజగోపాల్

సంపాదకీయం

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1496](http://kinige.com/kbook.php?id=1496)**

* * *

Read old issues of Chinuku Magazine @

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Chinuku+Magazine&id=61](http://kinige.com/kbrowse.php?via=author&name=Chinuku+Magazine&id=61)**